

శామీర్‌పేట: మూడుచింతలపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి



బోడుప్పల్‌లో యువతకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు



జవహర్‌నగర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి, మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

# బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం



మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

- నియోజకవర్గ వ్యాప్తంగా బతుకమ్మ చీరలు పంపిణీ
- క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు..
- పలుచోట్ల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ
- పాల్గొన్న మంత్రిమల్లారెడ్డి, మేయర్లు, చైర్మన్లు
- ఉత్సాహంగా కదిలివచ్చిన మహిళలు

**మేడ్చల్, అక్టోబర్ 4:** బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ ఎంపీపీ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి చెక్కులు, క్రీడా సామగ్రి పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధికి దూరంగా ఉందని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత లభించలేదన్నారు. స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. 24గంటల కరెంట్, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్‌రూంలు, ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీ బంధు తదితర ఎన్నో పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అనారు. బతుకమ్మకు పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడమే కాకుండా ప్రపంచ స్థాయికి గుర్తింపు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చారన్నారు. పండుగ సందర్భంగా ప్రతి ఆడబిడ్డ సంతోషంగా ఉండాలన్న సంకల్పంతో బతుకమ్మ చీరల పంపిణీకి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు.మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజావిజయానందారెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌లు మర్రి దీపికానర్సింహారెడ్డి, లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

### అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**కీసర:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిం దని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 36 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ చీరలను, 10 పంచాయతీల్లో ఒక్కో పంచాయతీకి స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రధాని మోదీకి నిద్ర పట్టడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీవత్సలదేవి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, ఎంపీపీ ఇందిరలక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, సర్పంచ్‌లు మాధురి వెంకటేశ్, సత్తమ్మ, రాజుముదిరాజ్, విమలనాగరాజు, ఎంపీటీసీలు శశికాంత్, ఆయా గ్రామా ల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట మండలంలో..

**శామీర్‌పేట:** ఆడపడుచుల కండ్లల్లో ఆనందం చూడడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలో 5561, శామీర్‌పేట 11271 మంది లబ్ధిదారులకు బతుకమ్మ చీరల పంపిణీ ఆయన బుధవారం పంపిణీ చేశారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల యుతకులను ప్రోత్సహించేందుకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు హారికమురళిగౌడ్, ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్లు మాధవి, విజయలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు వత్సలాదేవి, వాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుదర్శన్, మల్లేశ్‌గౌడ్, అనిల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గ్రామీణ ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ పరిధిలో...

**బోడుప్పల్:**తెలంగాణ ఆడపడుచుల ముఖంలో సంతోషం చూడడానికే సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను మహిళలకు కానుకగా అందిస్తున్నారని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం నగరపరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు అందించారు. అదేవిధంగా తెలంగాణ యువతను ప్రోత్సహించేందుకు తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను సంబంధిత డివిజన్ కార్పొరేటర్ ద్వారా క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జవహర్‌నగర్‌లో..

**జవహర్‌నగర్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగను ఎల్లలు దాటించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి 820మందికి బతుకమ్మ చీరలను పంపణీ చేశారు.కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, ఆశాకుమారి, నాగరాణివెంకటేశ్‌గౌడ్, సంగీతారాజశేఖర్, రాజ్‌కుమార్, కోఆప్షన్‌సభ్యులు, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మహేశ్, ఉద్యమకారులు సుధాకర్‌చారి, బాల్‌రాజ్, మహేశ్, మహిళలు, మున్సిపల్ సిబ్బం ది పాల్గొన్నారు.

### సంక్షేమంలో నంబర్ వన్

**మేడ్చల్ కలెక్టరేట్:** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో బుధవారం బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్,కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కీసర మండల పరిషత్ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి



మేడ్చల్ ఎంపీపీ కార్యాలయంలో చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో మహిళలకు చీరలను అందజేస్తున్న మంత్రి, చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్

## ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల్లో నేడు మంత్రి పర్యటన

**ఘట్‌కేసర్,అక్టోబర్4:** ఈనెల5న ఘట్‌కేసర్‌లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. రూ.4.50 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్229 ప్రభుత్వ స్థలం 2 ఎకరాల్లో ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.అనంతరం రూ.43లక్షల మున్సిపాలిటీ నిధులతో కొనుగోలు చేసిన జేసీబీని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి పోచారం మున్సిపాలిటీలో రూ.50లక్షలతో నిర్మించిన దుఖాన సముదాయాన్ని ప్రారంభిస్తారని చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు.అనంతరం మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ,కుట్టు మిషన్లను అందజేస్తారని ఆయన పేర్కొన్నారు.

## నేడు వెంకటాపూర్‌లో డబుల్ ఇండ్ల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 4:** ఘట్‌కేసర్ మండల పరిధి వెంకటాపూర్‌లో గురువారం డబుల్ ఇండ్ల పంపిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ తహసీల్దా జి.కృష్ణ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పంచాయతీ పరిధిలో నిర్మించిన 800 డబుల్ బెడ్రూం ఇండ్లకు గాను 720 ఇండ్లను జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర పశు సంవర్థక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేయనున్నారు.

## నేడు పీర్జాదిగూడకు మంత్రులు రాక

**పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలో నూతనంగా నిర్మించే రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమానికి గురువారం మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి రానున్నట్లు మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు, నాయకులు హాజరు కావాలని కోరారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మేయర్,పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**శామీర్‌పేట, అక్టోబర్ 4:** 33–11కేవీ లక్మాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ మూడుచింతలపల్లి ఫీడర్లలో మరమ్మతుల నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో మూడుచింతలపల్లి గ్రామంలో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వైద్య రంగంలో తెలంగాణ అగ్రస్థానం

**జవహర్‌నగర్, అక్టోబర్ 4:** దేశంలోనే వైద్య రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ప్రతి పల్లెకు, పట్టణానికి వైద్యాన్ని దగ్గర చేసింది ముఖ్యమంత్రేనని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని వేంకటేశ్వరకాలనీకి చెందిన మల్లయ్య రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా అతని ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ. 2లక్షల ఎల్‌వోసీని బీఆర్ఎస్ నాయకుడు బండి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబసభ్యులకు మంత్రి మల్లారెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాల్లో రూపాయి ఖర్చు లేకుండా 14రకాల టెస్టులు చేస్తూ ఉచితంగా మందులు అందజేస్తున్నామని, ప్రభుత్వ వైద్యంపై పేద ప్రజలకు భరోసా కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎల్‌వోసీని అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నవీన్‌గౌడ్